
భవిష్యత్ ప్రజాపాలన
తెలుగు దినపత్రిక



రంగారెడ్డి




# మూసీ బఫర్.. బాధితుల సంఖ్య పది వేలు కాదు.. అంతకుమించి!

**హైదరాబాద్ :** మూసీ బఫర్ సామాన్యుడిని ఇంకా భయపెడుతూనే ఉన్నది. నదికి రెండు వైపులా 50 మీటర్ల బఫర్‌ను మాత్రమే పరిగణనలోకి తీసుకుంటామని అధికారులు తేల్చిచెప్పడంతో పరీవాహక ప్రాంత ప్రజల్లో ఆందోళన తీవ్రమైంది. ప్రభుత్వం గతంలో విడుదల చేసిన గెజిట్‌లో పది వేల నిర్మాణాలు మాత్రమే ఉన్నాయని చెప్పినా.. అది కేవలం రివర్‌బెడ్, ఎఫ్‌ఆర్ఎల్ పరిధి వరకు లెక్కించినవేనని.. ఎఫ్‌ఆర్ఎల్ నుంచి ఇరువైపులా 50మీటర్ల మేర బఫర్‌జోన్‌ను విస్తరిస్తే నిర్మాణాల సంఖ్య 50వేలు దాటుతుందని ప్రజాసంఘాలు అంచనా వేస్తున్నాయి. ఇంత భారీస్థాయిలో నిర్మాణాలు ఉన్నందునే ప్రభుత్వం మూసీపై దోబూచులాడటంతో పాటు ఎంఆర్‌డీసీఎల్ అధికారులు బఫర్‌తో పాటు గూగుల్ చిత్రాలను బయటికి విడుదల చేయలేదని తెలుస్తున్నది.మూసీ పునరుజ్జీవన పథకంలో నేలమట్టమయ్యే నిర్మాణాలు భారీగానే ఉంటాయనే అంచనాలు అందరినీ ఆందోళనకు గురిచేస్తున్నది. గతంలో ప్రభుత్వం ప్రజాసంఘాలకు ఇచ్చిన ప్రజంటేషన్‌తో పాటు ప్రపంచ బ్యాంకుకు ఇచ్చిన నివేదికలో నదికి ఇరువైపులా కిలోమీటర్ పరిధిని అభివృద్ధి కారిడార్‌గా మలుస్తామని చెప్పింది. ఇప్పుడు అధికారులు మాత్రం కిలోమీటర్ అనేది కేవలం ప్రచారం మాత్రమేనని అధికారిక డాక్యుమెంట్లను సైతం కొట్టిపడేస్తున్నారు. ఇదే సమయంలో మూసీకి రెండువైపులా 50 మీటర్ల బఫర్‌జోన్‌ను మాత్రం పరిగణనలోకి తీసుకొని ఆ నిర్మాణాలను కూల్చివేస్తామని అధికారులు కుండబద్దలు కొట్టారు.

గతంలో మూసీ రివర్‌ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్(ఎంఆర్‌డీసీఎల్) ఈ ప్రాజెక్టుకు సంబంధించి చేపట్టిన సామాజిక ఆర్థిక సర్వేలో భాగంగా 10,017 నిర్మాణాలు మాత్రమే కూల్చివేస్తామని చెప్పారు. నివేదికల్లో చూపిన 10వేల నిర్మాణాలు రివర్‌బెడ్‌తో పాటు బఫర్‌జోన్ పరిధిలోనివి అని చెబుతున్నారు. మరి ఎఫ్‌ఆర్ఎల్ పరిధిలోని నిర్మాణాలను మాత్రం వెల్లడించడం లేదు. సర్వేలో భాగంగా అధికారులు గూగుల్ మ్యాప్‌ను సైతం రూపొందించారు. దానిని బయటికి విడుదల చేయనప్పటికీ 'నమస్తే తెలంగాణ' చేతిలో మాత్రం ఆ మ్యాప్ ఉన్నది. అందులో మూసీ నది పొడవునా అంటే జంట జలాశయాల నుంచి గౌరెల్లి వరకు నది వెడల్పు(రివర్‌బెడ్)ను రెడ్ మార్కుతో ఎఫ్‌ఆర్ఎల్‌ను నీలి రంగుతో గుర్తించారు. కానీ ఎక్కడా బఫర్ జోన్ గుర్తించలేదు.

**బఫర్ లెక్కలు దాచి ప్రజలకు చిక్కులు!**


మూసీని రివర్‌బెడ్, ఎఫ్‌ఆర్ఎల్, బఫర్‌జోన్‌గా చూస్తే... గూగుల్ మ్యాపులో ఎఫ్‌ఆర్ఎల్ వరకు అధికారులు చెబుతున్న 10,017 నిర్మాణాలు ఉండొచ్చని తెలుస్తున్నది. కానీ ఎఫ్‌ఆర్ఎల్ నుంచి ఇరువైపులా 50 మీటర్ల బఫర్‌జోన్‌ను పరిశీలిస్తే మాత్రం నిర్మాణాలు భారీగా కనిపిస్తున్నాయి. ముఖ్యంగా బాపూఘాట్ నుంచి మూసారాం బ్రిడ్జి వరకు దాదాపు 15 కిలోమీటర్లు పొడవునా ఉన్న కీలకమైన ప్రాంతంలోనే వేలల్లో ఉన్నాయి. సామాజిక ఆర్థిక సర్వేలో కేవలం




ఎఫ్‌ఆర్ఎల్ వరకు లెక్కలు మాత్రమే వెల్లడించి, బఫర్ జోన్ పరిధి నిర్మాణాల సంఖ్యను దాచి పెడుతున్నారని ప్రజాసంఘాలు ఆరోపిస్తున్నాయి.నదికి ఇరువైపులా ఉన్న బాపూనగర్, శ్రీలక్ష్మీనగర్‌కాలనీ, కరణ్‌సింగ్ రోడ్డు, రతన్ నగర్ రోడ్డు, కేశవ స్వామి మహారాజ్ మార్గ్, ఒమర్ మసీద్ రోడ్డు, జియాగూడ, కాకయ్య మార్గ్, జుమెరాత్ బజార్ రోడ్డు, పురానాపూల్, గొల్లకిడికి రోడ్డు, ఝాన్సీ బజార్, మొఘల్‌నగర్, చట్టా బజార్, రెహ్మానీయ మజీద్ రోడ్, గౌలిదొడ్డి, జమాలా బస్తీ, చాదర్ ఘాట్, ఆర్టీసీ క్వార్టర్స్, ఆలంఘీర్ లేన్, అటు మలక్‌పేట్ రేస్ కోర్సుకు ఎదుట నుంచి వెళ్లే మార్గంలో ఉన్న జిందా తిలిస్మాత్ రోడ్డు వరకు నిర్మాణాలను పరిగణనలోకి తీసుకుంటే నిర్మాణాల సంఖ్య 50వేలకు మించుతాయని అంచనా. మలక్‌పేట రేస్ కోర్స్ సమీపంలోని రెండు కిలోమీటర్ల పరిధిలో దాదాపు 72వేల చదరపు మీటర్ల విస్తీర్ణంలోనే కేవలం 5వేలకు పైగా నిర్మాణాలు ఉన్నాయని స్థానికులు చెబుతున్నారు.

పొంతన లేని లెక్కలుసర్కార్ చెబుతున్న 50మీటర్ల బఫర్‌జోన్ లెక్కలు, కిలోమీటర్ వెడల్పుతో అభివృద్ధి ప్రణాళికలు, రివర్, ఎఫ్‌టీఎల్ జోన్ల పరిధిలో ఉన్న నిర్మాణాలకు మధ్య పొంతన కుదరడం లేదని అనుమానాలు కలుగుతున్నాయి. మూసీ సగటు వెడల్పు 180-220 మీటర్ల మేర హిమయత్ సాగర్ నుంచి గౌరెల్లి వరకు విస్తరించి ఉన్నది. ఇందులో రివర్‌బెడ్(రెడ్ లైన్), ఎఫ్‌టీఎల్(బ్లూ లైన్) ఉంది. దీనికి ఇరువైపులా 50 మీటర్ల బఫర్‌జోన్ తీసుకుంటే ఆ ప్రాంతంలో ఉన్న నిర్మాణాలన్నీ తొలగించాల్సిందే. కేంద్ర జల సంఘం నిబంధనల ప్రకారం 50 మీటర్ల బఫర్ జోన్ నిర్మాణాలు ఉండకూడదని చెబుతున్న సర్కార్.. ఎందుకు ఆ ప్రాంతంలోని నిర్మాణాలను లెక్కించలేదని ప్రజాసంఘాలు ప్రశ్నిస్తున్నాయి. ఒకవేళ 10వేల నిర్మాణాలే ఉంటే.. ఎందుకు రివర్‌బెడ్ పేరిట గతంలో నోటీసులు ఇచ్చిన వివరాలను బయటపెట్టలేదని అడుగుతున్నారు. సర్కార్ చెబుతున్న మాటలకు, క్షేత్రస్థాయిలో జరుగుతున్న పనులకు పొంతన లేకపోవడంతో పేరిట మూసీ వెంబడి 50వేలకు పైగా నిర్మాణాలపై కాంగ్రెస్ సర్కార్ బుల్డోజర్లను ఎగదోయనున్నదని ప్రజాసంఘాలు ఆరోపిస్తున్నాయి.

## హిమాయత్‌సాగర్‌లో జలదోపిడీ



**హిమాయత్‌సాగర్ :** హిమాయత్‌సాగర్ రిజర్వాయర్ నుంచి నీటి దోపిడీ ఇష్టారాజ్యంగా కొనసాగుతున్నది. కొందరు అక్రమార్కులు జలాశయం ముఖద్వారం వద్ద మోటర్లను బిగించి నీటిని తోడేస్తున్నారు. నిత్యం వందలాది ట్యాంకర్లకు విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. దీంతో ఆ ప్రాంతమంతా ట్యాంకర్ల రాకపోకలతో రద్దీగా మారుతున్నది. కిస్మత్‌పూర్ పరిధిలో హిమాయత్‌సాగర్ గేట్ల నుంచి విడుదలవుతున్న నీటిని తోడుతూ.. నగర శివారు ప్రాంతాల్లోని భవన నిర్మాణాలకు తరలిస్తున్నారు. ఏకంగా అక్రమ ఫిల్లింగ్ స్టేషన్లు ఏర్పాటు చేసి నీటిని ఇష్టారాజ్యంగా విక్రయిస్తున్నారు.ఇదంతా బహిరంగంగానే జరుగుతున్నది. ఇంత జరుగుతున్నా జలమండలి అధికారులు మాత్రం అటువైపు కన్నెత్తి చూడటం లేదనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. ఇప్పటికే జలమండలి నిర్లక్ష్యంపై జంట జలాశయాల్లో అక్రమార్కులు మురుగు, సెప్టిక్ వ్యర్థాలు, నిర్మాణ వ్యర్థాలను పోస్తున్న ఘటనలు ఇటీవల వరుసగా వెలుగు చూస్తున్నాయి. ఇప్పుడు ఏకంగా జలాశయంలోని నీటిని తోడేస్తూ ప్రైవేట్ ట్యాంకర్లకు విక్రయిస్తుండటం జలమండలి అధికారుల నిర్లక్ష్యానికి నిలువుటద్దంలా నిలుస్తున్నది. జీహెచ్ఎంసీ పరిధి విస్తరించడంతో జలమండలిని కూడా దానికి సమాంతరంగా మార్చారు. అంత పెద్ద వ్యవస్థ ఉన్నా కూడా అక్రమార్కులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నా..పట్టించుకోకపోవడంతో అధికారుల పనితీరుపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.ఒక్కో ట్యాంకర్‌కు. .హిమాయత్‌సాగర్ నుంచి మోటార్ల ద్వారా ఇష్టానుసారం నీటిని తోడుతూ వేలాది రూపాయలకు విక్రయిస్తున్నారు. దూరం, డిమాండ్‌ను బట్టి ఒక్కో ట్యాంకర్‌ను రూ.వెయ్యి నుంచి రూ.15 వేల దాకా విక్రయిస్తున్నారు. ఎండాకాలంలో జంబో ట్యాంకర్‌ను రూ.15 వేలకు పైగానే అమ్ముతూ సొమ్ము చేసుకుంటున్నట్లు తెలుస్తున్నది. దూరం ఎక్కువగా ఉండి డిమాండ్ ఎక్కువగా ఉంటే అంతకంటే ఎక్కువకే అమ్ముతున్నట్లు సమాచారం. రిజర్వాయర్ గేట్ల సమీపంలోని కిస్మత్‌పూర్ పరిధి శ్రీసాయి నగర్‌లో ఈ దందా యథేచ్ఛగా సాగుతున్నది. పెద్దపెద్ద పైపుల ద్వారా రోజంతా తోడుతుండటంతో ఆ ప్రాంతమంతా ట్యాంకర్లతో కిటకిటలాడుతున్నది. ఇప్పుడే ఇలా ఉంటే ఈనెలాఖరు నుంచి మే, జూన్ దాకా డిమాండ్ మరింత పెరుగుతుందని అక్కడి స్థానికులు చెబుతున్నారు.ట్యాంకర్ల రాకపోకలతో ఆ ప్రాంతంలో తిరిగేందుకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడతాయని కిస్మత్‌పూర్ ప్రజలు పేర్కొంటున్నారు. అదే విధంగా ఈ ట్యాంకర్లను ఎక్కువ బహుళ అంతస్తుల భవనాలకు సరఫరా చేస్తుండటంతో బిల్డర్లు ధర విషయంలో రాజీ పడకుండా ఎక్కువ మొత్తం చెల్లిస్తున్నట్లు తెలుస్తున్నది. అక్రమార్కులు ఎండాకాలం వచ్చిందంటే అక్రమంగా నీటిని సరఫరా చేస్తూ లక్షలు దండుకుంటున్నట్లు స్థానికులు చెబుతున్నారు. దీనిపై జలమండలి అధికారులు స్పందించి అక్రమ నీటి సరఫరాను అడ్డుకోవాలని కోరుతున్నారు. ట్యాంకర్ల రాకపోకలను నిరోధించాలని వేడుకుంటున్నారు. నీటిని కలుషితం చేయడం ఒకవైపు, రిజర్వాయర్ దగ్గరే మోటార్లతో విచ్చలవిడిగా తోడేస్తుండటం మరోవైపు జరుగుతుండటంపై నగర ప్రజలు వ్యక్తం చేస్తున్నారు. ఈ అక్రమాలను అరికట్టాలని కోరుతున్నారు.

# లక్కీ రెస్టారెంట్ యజమానికి జైలు

**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 25:** నిర్దేశించిన సమయం మించి అర్ధరాత్రి వరకు హోటల్ నిర్వహిస్తూ నిబంధనలను బేఖాతరు చేస్తున్న కొంపల్లిలోని లక్కీ రెస్టారెంట్ యజమానికి మేడ్చల్ కోర్టు ఒక్కరోజు జైలు శిక్షతో పాటు రూ.వెయ్యి జరిమాన విధించిన్నట్లు పేట్ బషీరాబాద్ సీఐ విజయ్‌వర్ధన్ తెలిపారు. కొంపల్లిలో మొహమ్మద్ అబ్దుల్ రషీద్ అదే ప్రాంతంలో లక్కీ రెస్టారెంట్ నిర్వహిస్తున్నాడు.ప్రభుత్వ నిబంధనల ప్రకారం నిర్ణీత సమయానికి హోటల్‌ను మూసివేయాలని పోలీసులు పలుమార్లు నోటీసులు ఇచ్చినప్పటికీ నిబంధనలు ఉల్లంఘిస్తూ అర్ధరాత్రి వరకు హోటల్‌ను నడుపుతున్నాడు. దీంతో పోలీసులు కేసు నమోదు చేసి మేడ్చల్‌లోని ఏడో అదనపు మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ ముందు హాజరుపర్చగా శిక్ష విధించారు. వ్యాపార సంస్థల యమాజనులు ఎవరైనా పోలీసుల నిబంధనలు పాటించాలని, అతిక్రమిస్తే చట్టరీత్య చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించారు.మెహెఫిల్ రెస్టారెంట్‌కు నోటీసులుమియాపూర్, ఫిబ్రవరి 25 : ఆల్విన్ కాలనీ సర్కిల్ హైదర్‌నగర్ డివిజన్ పరిధిలోని నిజాంపేట కూడలిలో ఉన్న మెహెఫిల్



రెస్టారెంట్‌కు జీహెచ్ఎంసీ సర్కిల్ అధికారులు బుధవారం నోటిసులు జారీ చేశారు. రెస్టారెంట్‌లో నిత్యం సుమారు వంద కిలోల వరకు వ్యర్థాలు పోగవుతుండగా, ఆవరణలోనే వేస్తుండటాన్ని అధికారులు తమ తనిఖీలో గుర్తించారు. వ్యర్థాల నిర్వహణలో రెస్టారెంట్ నిర్వాహకులు సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ నిబంధనలను పాటించడం లేదన్న కారణంతో నోటీసును అందించారు.

భవిష్యత్ ప్రజాపాలన
తెలుగు దినపత్రిక





# మాజీ మంత్రి హరీష్ రావు వ్యాఖ్యలను ఖండించిన ఆరోగ్య శాఖ మంత్రి

**హైదరాబాద్, ఫిబ్రవరి 25**

వరంగల్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ విషయంలో మాజీ మంత్రి హరీశ్‌రావు చేసిన విమర్శలను ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్రాజనర్సింహ ఖండించారు.‘ అభివృద్ధి అంటే కేవలం అద్దాల మేడలు, బహుళ అంతస్తుల భవనాలు కాదు. హాస్పిటళ్లు అంటే కేవలం పేపర్ల మీద జీవోలు ఇచ్చి, స్లాబులు వేస్తే సరిపోదు’ అని మంత్రి పేర్కొన్నారు. “హాస్పిటల్ అంటే పూర్తి స్థాయిలో భవనాలు ఉండాలె, వందల సంఖ్యలో డాక్టర్లు, సిబ్బంది, ఎక్విప్‌మెంట్ సహా అన్నిరకాల సదుపాయాలు ఉంటేనే వైద్యం అందించగలుగుతాం.కానీ, మీరు ఎన్నికలకు ముందు లబ్ది పొందడానికి అడ్డగోలుగు జీవోలు ఇచ్చారు. టీచింగ్ ఫాకల్టీ, సరియైన వసతులు, సిబ్బంది, భవనాలు లేకుండా మెడికల్ కాలేజీలు పెట్టారు. హాస్పిటళ్ల అప్‌గ్రేడెషన్ అంటూ అక్కడ కొంత, ఇక్కడ కొంత గందరగోళం చేసి ఆరోగ్య వ్యవస్థను అస్తవ్యస్తం చేశారు.మీ పదేండ్ల పాలనలో దెబ్బతిన్న ప్రజారోగ్య వ్యవస్థను మేము చక్కదిద్దుతున్నాం.రెండు సంవత్సరాల్లో సుమారు 10 వేల ఉద్యోగాలను భర్తీ చేశాం. సుమారు మరో 7 వేల పోస్టుల భర్తీ ప్రక్రియను మరో 4 నెలల్లో పూర్తి చేయబ ోతున్నాం.ప్రతి హాస్పిటల్‌లో డాక్టర్లు, నర్సింగ్ ఆఫీసర్లు, పారామెడికల్ సిబ్బందిని అందుబాటులోకి తీసుకొస్తున్నాం. ప్రతి హాస్పిటల్‌ను ఆధునీకరిస్తూ, పేద ప్రజలకు పైసా ఖర్చు లేకుండా మెరుగైన వైద్యం అందించే ందుకు చర్యలు తీసుకుంటున్నాం. రాష్ట్రవ్యాప్తంగా ఎన్‌సీడీ క్లినిక్స్, డే కేర్ కేన్సర్ సెంటర్లు, మైత్రి క్లినిక్స్ ఏర్పాటు చేశాం. డయాలసిస్ సెంటర్ల సంఖ్య పెంచుతున్నాం. ట్రామా కేర్ వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నాం. తెలంగాణ వైద్య విధాన పరిషత్‌ను డైరెక్టరేట్ ఆఫ్ సెకండరీ హెల్త్ కేర్‌గా అప్‌గ్రేడ్ చేస్తున్నాం. ఉద్యోగుల కోసం ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్‌ను అప్‌గ్రేడ్ చేస్తున్నాం. ఆరోగ్యశ్రీ కింద ఉచిత వైద్య పరిమితిని 10 లక్షలకు పెంచాం. ఇలా పదేండ్లలో మీరు చేయలేని అనేక మంచి పనులను మేము రెండేండ్లలో చేసి చూపించాం. ఇంకా ప్రభుత్వ హాస్పిటళ్లలో మెరుగైన వైద్య సేవలు అందించేందుకు అనేక సంస్కరణలు తీసుకొస్తున్నాం.మా ప్రభుత్వం ఏర్పడే నాటికి వరంగల్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ పనులు కనీసం 50 శాతం కూడా పూర్తికాలేదు. హాస్పిటల్ బిల్డింగ్ కోడ్‌ను ఉల్లంఘించి, కేవలం ప్రచార ఆర్భాటం కోసం 24 అంతస్తుల స్లాబులు వేశారు.తొలుత 16.5 లక్షల ఎస్‌ఎఫ్‌టీ అని, ఆ తర్వాత 21.3 లక్షల ఎస్‌ఎఫ్‌టీకి హాస్పిటల్ విస్తీర్ణాన్ని పెంచారు. బిల్డింగ్ ప్లానులో 3 నెలలకోసారి మార్పు చేస్తూ వచ్చారు. కట్టడం, కూల్చడమే పనిగా పెట్టుకుని.. నిర్మాణాన్ని ఆలస్యం చేస్తూ పోయారు.హాస్పిటల్ ఏర్పాటుకు 2021లో, 2022 జూన్ వరకూ పనులే మొదలు పెట్టలేదు. మీరు ప్రభుత్వం నుంచి దిగిపోయేనాటికి 50 శాతం పనులు కూడా పూర్తి కాలేదు.మా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి స్వయంగా పలు మార్లు రివయూ చేశారు. మీరు అడ్డగోలుగా, అశాస్త్రీయంగా పెంచిన నిర్మాణ వ్యయాన్ని తగ్గించి 300 కోట్ల ప్రజాధనం దుర్వినియోగం అవకుండా చర్యలు తీసుకున్నారు. హాస్పిటల్‌కు సంబంధించిన అన్ని పనులు పూర్తి చేయించి, త్వరలో హాస్పిటల్‌ను ప్రారంభించబోతున్నాం.మొత్తం 35 డిపార్ట్‌మెంట్లతో అత్యా ధునిక సూపర్ స్పెషాలిటీ సేవలు అందించబోతున్నాం. ఆర్గాన్ ట్రాన్స్ ప్లాంటేషన్ సర్వీసెస్‌ను అందుబాటులోకి తీసుకొస్తున్నాం. కేన్సర్ పేషెం ట్లకు చికిత్స అందించే విధంగా అత్యాధునికలినాక్, రేడియాలజీ సేవల కోసం ఏర్పాట్లు చేస్తున్నాం.హిమోఫిలియా, సికిల్‌సెల్ ఎనిమియా, తలసేమియా వంటి బ్లడ్ డిజార్డర్స్‌కు చికిత్స అందించే సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌ను ప్రారంభించబోతున్నాం.ఓ వైపు అత్యాధునిక సేవలతో హాస్పిటల్‌ను ప్రారంభించడానికి మా ముఖ్యమంత్రి గారు సిద్ధమవుతుంటే, మీరు ఎప్పటిలాగే ప్రచారం కోసం పాకులాడుతున్నారు. ఇలాంటివి ఇకనైనా మానుకుని, ప్రజలకు ఉపయోగపడేలా ప్రతిపక్ష పాత్ర పోషిస్తే బాగుంటుంది.



# కదలదు.. మెదలదు

అయితే రూ. 1090కోట్లతో చేపట్టిన ఈ ప్రాజెక్టు పనులకు శంకుస్థాపన జరిగి 14 నెలలు కావొస్తున్నా.. ఒక్క పిల్లర్ గుంతకు నోచుకోలేదు. అధికారుల తొందరపాటు, పాలకుల అనాలోచిత నిర్ణయాలతో ఈ ప్రాజెక్టు ఇప్పుడు న్యాయపరమైన చికుల్లో కూరుకుపోవడం గమనార్హం. భూ సేకరణ అత్యంత క్లిష్టంగా మారడంతో ప్రభుత్వానికి ‘ముందు నుయ్యి.. వెనుక గొయ్యి’లా ప్రాజెక్టు మారింది. వాస్తవ విషయం ఏమిటంటే అసలు కంటే కొసరు ఎక్కువ అన్నట్లుగా తాజాగా ప్రాజెక్టు వ్యయం రూ.1090 కోట్లు ఉంటే...భూ సేకరణకు రూ.1543కోట్ల మేర ఖర్చు కానున్నదని అధికారులు తేల్చారు. ప్రాజెక్టు ఖర్చు విషయంలో ప్రభుత్వ పరిపాలన అనుమతులు ఒకలా ఉంటే.. భూ సేకరణకు అయ్యే నిధుల అంశంలో స్పష్టత లేకపోవడం. వీవీఐపీ కారిడార్‌లో 428 ఆస్తుల స్వాధీనం అధికారులకు సవాల్‌గా మారింది. మొత్తంగా సీఎం రేవంత్ రెడ్డి ఆర్భాటంగా శంకుస్థాపన చేసినా, నేటికీ ఆ ప్రాజెక్టు ఒక అడుగు కూడా ముందుకు పడకపోవడం ప్రభుత్వ వైఫల్యానికి అద్దంపడుతున్నది.ఎక్కడ వేసిన గొంగళి అక్కడేకేబీఆర్ పారు చుట్టూ ట్రాఫిక్ నివారణ కోసం ఏడు స్టీల్ ఫ్లై ఓవర్లు, మరో ఏడు అండర్ పాస్‌లను నిర్మించేందుకు సరారు కూడా పరిపాలనపరమైన అనుమతులు మంజూరు చేయడం, భూ సేకరణపై స్పష్టత లేకుండా ఆగమేఘాల మీద టెండర్లు పిలిచి ఏజెన్సీని ఖరారు చేసింది. ప్రాజెక్టుల నిర్మాణం, యుటిలిటీ స్టీల్ ఫ్లై ఓవర్లు, మరో ఏడు అండర్ పాస్‌లను నిర్మించేందుకు ల బదలాయింపుకు కలుపుకుని మొత్తం వ్యయం రూ, 1090 కోట్లు కాగా, ఒక కేబీఆర్ పారు చుట్టూ ఆరు జంక్షన్ల వద్ద చేయాల్సిన స్థల సేకరణతో పాటు ఇతర ప్రాంతాలైన విరంచి హాస్పిటల్, ఎన్‌ఎఫ్ సీ, టీవీ 9 జంక్షన్లతో కలుపుకొని కేవలం స్థల సేకరణకు రూ. 1543.82 కోట్ల వరకు ఖర్చువుతున్నట్లు అధికారులు లెకలేశారు. కానీ జీహెచ్‌ఎంసీ వద్ద అంత పెద్ద ఎత్తున వెచ్చించేందుకు నిధులు లేవు. స్థల సేకరణకు ప్రత్యేకంగా సరారు నిధులు కేటాయిస్తే తప్ప.. స్థల సేకరణ సాధ్యమయ్యేలా కనిపించడం టీడీఆర్‌లకు భూ యాజమానులు ససేమిరాఁ స్టీల్ ఫ్లై ఓవర్లు, మరో ఏడు అండర్ పాస్‌లను నిర్మించేందుకుఁ స్టీల్ ఫ్లై ఓవర్లు, మరో ఏడు అండర్ పాస్‌లను నిర్మించేందుకు అంటున్న పరిస్థితి. ముఖ్యంగా హెచ్‌సిటీ ప్రాజెక్టు పనులు చేపట్టేందుకు పారు చుట్టూ మొత్తం పది ప్రాంతాల్లో స్థలాన్ని సేకరించాల్సి ఉంది. ఇప్పటికే మారింగ్ కూడా పూర్తయినా, ఆశించిన స్థాయిలో స్థల సేకరణ ప్రక్రియ పూర్తి కాలేదు. పారు చుట్టూ కొందరు సినీ సెలబ్రిటీలు, రాజకీయ ప్రముఖులకు చెందిన ఆస్తుల నుంచి స్థలాన్ని సేకరించాల్సి ఉంది. కేబీఆర్ చుట్టూ బల్దియా అధికారులు చేపట్టిన స్థల సేకరణ ప్రక్రియను సవాలుచేస్తూ పలువురు కోర్టుమెట్లు ఎక్కారు. పారు చుట్టూ చేపట్టాల్సిన పనులకు గతంలోనే టెండర్ల ప్రక్రియను పూర్తిచేసినప్పటికీ సరార్ నుంచి అనుమతి కూడా లభించినా, హెచ్ సిటీ పనులు ముందుకు సాగటం లేదు ఆది నుంచి లోపాలే..!

ఫలించని కమిషనర్ ప్రయత్నంకేబీఆర్ పారు చుట్టూ హెచ్‌సిటీ పనులకు సంబంధించి స్థల సేకరణకు జీహెచ్‌ఎంసీ కమిషనర్ కర్ణన్ చేసిన ప్రయత్నం కూడా ఫలితాలనివ్వలేదు. మాజీ మంత్రి, అధికార పార్టీ నేత జానారెడ్డికి చెందిన ఆస్తి నుంచి ఈ ప్రాజెక్టు పనులకు స్థలాలను సేకరించాల్సి ఉంది. ఇందుకు సంప్రదించి నేరుగా కమిషనర్.. జానారెడ్డితో సంప్రదింపులు జరిపినా, నేటికీ స్థల సేకరణపై క్లారిటీ రాలేదు. ఇతర సినీ ప్రముఖులకు చెందిన ఆస్తుల నుంచి కొంతవరకు స్థలాలను సేకరించినా, వాటికి సంబంధించి స్థల యజమానులకు ఎలాంటి అభ్యంతరాల్లేకపోయినా, ప్రైవేటు వ్యక్తులు కోర్టును ఆశ్రయించటం కూడా ఓ సమస్యగా మారింది. హెచ్ సిటీ పనులపై కమిషనర్ ఇప్పటి వరకు పలుసార్లు క్షేత్ర స్థాయిలో పరిశీలనలు జరపటంతో పాటు ప్రతి మంగళవారం ప్రధాన కార్యాలయంలో సమీక్షలు కూడా నిర్వహిస్తున్నా, క్షేత్రస్థాయిలో ఎప్రారంభించేందుకు ఈ ప్రయత్నాలేమీ ఫలితాలనివ్వడం లేదు.

# జైళ్లలో ఖైదీల సంక్షేమానికి కృషి

**జైళ్ల శాఖ డీజీ డాక్టర్ సౌమ్యమిశ్రా**

**చర్లపల్లి, ఫిబ్రవరి 25:** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఖైదీల సంక్షేమానికి జైళ్ల శాఖ కృషి చేస్తుందని రాష్ట్ర జైళ్ల శాఖ డీజీ డాక్టర్ సౌమ్యమిశ్రా తెలిపారు. చర్లపల్లి ఖైదీల వ్యవసాయక్షేత్రం (ఓపెన్ జైలు)లో ఆయుర్వేద గ్రామం, కోల్డ్‌ప్రెస్ అయిల్ యూనిట్‌ను హైదరాబాద్, వరంగల్ రేంజ్ జైళ్ల శాఖ డీఐజీలు డాక్టర్ శ్రీనివాస్, సంపత్, అసిస్టెంట్ డైరక్టర్ ఆఫ్ ఇండస్ట్రీస్ ఎన్‌ఎం.ఖాలీద్ అక్తర్‌లతో కలిసి ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తక్కువ ఖర్చుతో నాణ్యమైన వైద్యం అందించడంతోపాటు ఖైదీల పునరావాసానికి దోహదపడే మోడల్ ప్రాజెక్ట్ ఆయుర్వేద గ్రామమని ఆమె తెలిపారు.అయుర్వేద చికిత్సలు, థెరపీలు నామమాత్రపు చార్జీలతో అందుబాటులో ఉంటాయన్నారు. అర్హత కలిగిన ఖైదీలకు నిపుణుల పర్యవేక్షణలో అయుర్వేద చికిత్స, వెల్‌నెస్ సేవలపై శిక్షణ ఇచ్చేందుకు చర్యలు తీసుకోవడంతోపాటు జైలు జీవితం అనంతరం ఉపాధి కల్పించేందుకు కృషి చేస్తామన్నారు. సంప్రదాయ పద్ధతిలో రసాయనాలు లేకుండా నూనెల తయారీకి కోల్డ్‌ప్రెస్ అయిల్ యూనిట్ ఎంతో ఉపయోగపడుతుందని, కోల్డ్‌ప్రెస్ నూనెలకు డిమాండ్ ఉన్న నేపథ్యంలో వ్యవసాయక్షేత్రంలో యూనిట్ ప్రారంభించామని ఆమె తెలిపారు.యూనిట్ ద్వారా ఖైదీలకు నూనెల తయారీ, ప్రాసెసింగ్, ప్యాకేజింగ్, పరిశుభ్రత నిర్వహణ, నాణ్యత నియంత్రణ తదితర



అంశాల్లో శిక్షణ ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. జైలు శాఖలో సంస్కరణలు, నైపుణ్యాభివృద్ధి, స్వయం సమృద్ధి, పునరావాసంపై ప్రభుత్వం తగు చర్యలు తీసుకుంటుందన్నారు. అనంతరం ఆమె ఖైదీలు, సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకొని సలహాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయక్షేత్రం, కేంద్ర కారాగారం సూపరింటెండెట్లు భరత్, ప్రమోద్, అయుర్వేద వైద్యులు వైబీ.రమేశ్, గౌతం, డిప్యూటీ సూపరింటెండెట్లు కళిదాస్, శ్రీమాన్‌రెడ్డి, జైలు సిబ్బంది, ఖైదీలు తదితరులు పాల్గొన్నారు.

భవిష్యత్ ప్రజాపాలన
తెలుగు దినపత్రిక







# కుషాయిగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో ఈసిఐఎల్ ఎక్స్ రోడ్డులో "అరైవ్అలైవ్" కార్యక్రమం...

**మేడ్చల్ జిల్లా** అరైవ్ అలైవ్ క్యాంపెయిన్ -- 2026 (ఫేజ్--2) లో భాగంగా కుషాయిగూడ పోలీస్ స్టేషన్ సిబ్బంది ఆధ్వర్యంలో ఈసీ ఐ ఎల్ ఎక్స్ రోడ్డు వద్ద ప్రజలకు రోడ్డు భద్రతపై విస్తృత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉప్పల్ డివిజన్ ఏసీపీ వై. వెంకట్ రెడ్డి హాజరై వాహనదారులకు రోడ్డు నియమాల ప్రాముఖ్యతను వివరించారు. ముఖ్యంగా డ్రంక్ అండ్ డ్రైవ్ వల్ల కలిగే ప్రమాదాలు, కుటుంబాలపై పడే తీవ్ర ప్రభావం, చట్టపరమైన చర్యలు మరియు ప్రాణనష్టం వంటి అంశాలను నొక్కిచెప్పారు. మద్యం సేవించి వాహనం నడపడం వల్ల ఒక్క క్షణ నిర్లక్ష్యం జీవితాంతం బాధకు దారితీస్తుందని హెచ్చరించారు. ఈ అవగాహన కార్యక్రమంలో కుషాయిగూడ పిఎస్ ఎస్ హెచ్ ఓ ఎల్. భాస్కర్ రెడ్డి తో పాటు ఎస్సైలు ఎన్. సుధాకర్ రెడ్డి, ఎన్. వెంకన్న, సి హెచ్. సాయిలు, ఎం. విజయ్ మరియు ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. సుమారు 50--60 మంది వాహనదారులు మరియు స్థానికులు ఈ కార్యక్రమంలో పాల్గొని రోడ్డు భద్రతపై అవగాహన పొందారు. ప్రజల భాగస్వామ్యంతో రోడ్డు ప్రమాదాలు మరియు మరణాలను గణనీయంగా తగ్గించాలనే లక్ష్యంతో 22.02.2026 నుండి 28.02.2026 వరకు (07 రోజులు) "అరైవ్అలైవ్" క్యాంపెయిన్ 2వ దశను నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా నగరంలోని పలు ముఖ్య కూడళ్లలో అవగాహన ర్యాలీలు, తనిఖీలు, ప్రచార కార్యక్రమాలు కొనసాగనున్నట్లు పోలీసులు తెలిపారు. "సురక్షితంగా ప్రయాణించండి -- సురక్షితంగా గమ్యానికి చేరుకోండి" అనే సందేశంతో ఈ కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతోంది. అని పోలీస్ అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు.



# వేతన బకాయిలు వేంటనే చెల్లించాలి

### - గ్రామపంచాయితీ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి పాండు
### రంగారెడ్డి కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా



**ఆదిబట్ల, ఫిబ్రవరి 25 :** పంచాయతీ సిబ్బందికి వేతన బకాయిలు వారం రోజుల్లో చెల్లించకుంటే నిరవధిక సమ్మెకు దిగుతామని గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మిక యూనియన్ నాయకులు హెచ్చరించారు. బుధవారం గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మిక యూనియన్ ఆధ్వర్యంలో రంగారెడ్డి కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నాకు దిగారు. అనంతరం డీఆర్ఓకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ వర్కర్క్ యూనియన్ సీఐటీయూ జిల్లా కార్యదర్శి గ్యార పాండు మాట్లాడుతూ.. పంచాయతీ సిబ్బందిని కూడా 2వ పీఆర్సీ పరిధిలోకి తీసుకురావాలన్నారు. జీఓ నం.51ని సవరించాలన్నారు. మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలని తెలిపారు. పాత కేటగిరీలన్నింటినీ కొనసాగించాలని పేర్కొన్నారు. కారోబార్, బిల్ కలెక్టర్లను సహాయక కార్యదర్శులుగా నియమించాలన్నారు. పంచాయతీ సిబ్బందికి వేతన బకాయిలు వారం రోజుల్లో చెల్లించకుంటే నిరవధిక సమ్మెకు దిగుతామని గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మిక యూనియన్ నాయకులు హెచ్చరించారు. బుధవారం గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మిక యూనియన్ ఆధ్వర్యంలో రంగారెడ్డి కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నాకు దిగారు. అనంతరం డీఆర్ఓకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ వర్కర్క్ యూనియన్ సీఐటీయూ జిల్లా కార్యదర్శి గ్యార పాండు మాట్లాడుతూ.. పంచాయతీ సిబ్బందిని కూడా 2వ పీఆర్సీ పరిధిలోకి తీసుకురావాలన్నారు. అర్హులైన సిబ్బందికి ప్రమోషన్లను కల్పించాలన్నారు. ఉద్యోగ భద్రత, రిటైర్మెంట్ బెనిఫిట్ రూ.5 లక్షలు, ఇన్సూరెన్స్, ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం కల్పించాలని తెలిపారు. సిబ్బందిని పర్మినెంట్ చేసి వేతనాలు పెంచాలని కోరారు. ఆన్‌లైన్‌లో నమోదు కాని కార్మికుల పేర్లను నమోదు చేసి అందరికీ వేతనాలు చెల్లించాలని కోరారు. పంచాయతీల అవసరాల ప్రాతిపాదికన కార్మికుల సంఖ్యను పెంచాలన్నారు. కార్మికులందరికీ ఇందిరమ్మ ఇండ్లు, ఇండ్ల స్థలాలు కేటాయించాలని కోరారు. అనారోగ్యానికి గురై చనిపోయిన కార్మికుల స్థానంలో వారి కుటుంబసభ్యులకు ఉద్యోగం ఇవ్వాలని, మరణించిన కార్మికుడి దహన సంస్కారాలకు రూ.10వేలు కాకుండా రూ.20వేలు ఇవ్వాలని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి కార్మికుడికి గుర్తింపు కార్డులివ్వాలన్నారు. కార్మికులపై బెదిరింపులకు పాల్పడినవారిపై చర్యలు తీసుకోవాలన్నారు. పెండింగ్‌లో ఉన్న కార్మికుల వేతనాలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకులు కృష్ణ, శ్రీనివాస్, పెంటయ్య, యూనియన్ జిల్లా , రాష్ట్ర నాయకులు జ్యోతి, జగన్, శేఖర్, మాధవి పాల్గొన్నారు.

# పత్తి రైతుకు ఉత్తి చెయ్యే..

**వికారాబాద్, :** జిల్లాలో పత్తి రైతులకు ఇబ్బందులు తప్పడంలేదు. పత్తి విక్రయించే సమయంలో ఏదో ఒక కొర్రీ పెట్టి రైతులను ఇబ్బందులు పెట్టిన సీసీఐ(కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా).. పత్తిని విక్రయించిన అన్నదాతలకు డబ్బులు చెల్లించడంలోనూ తీవ్ర ఇబ్బందులు పెడుతున్నది. ఐదారు రోజుల్లోగా పత్తిని విక్రయించిన రైతులకు చెల్లింపులు పూర్తి చేస్తామంటూ సీసీఐ అధికారులు చెబుతున్నప్పటికీ.. రెండు నెలలు దాటినా జాడలేదు. పత్తిని సేకరించిన అనంతరం వెంటనే బిల్లులు చేయాల్సిన సీసీఐ కొనుగోలు కేంద్రాల సిబ్బంది మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండటంతో అన్నదాతలకు చెల్లింపుల జమ కావడంలో జాప్యం జరుగుతున్నట్లు మార్కెటింగ్ అధికారులు చెబుతున్నారు. అన్ని బిల్లులు అందజేసినప్పటికీ చెల్లింపుల్లో సీసీఐ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నది. కొందరు రైతుల బ్యాంకు ఖాతాలకు ఆధార్ లింక్ కాకపోవడం, ఆధార్ మ్యాపింగ్ లేకపోవడం తదితర కారణాలతో చెల్లింపుల్లో జాప్యం జరుగుతున్నట్లు అధికారులు చెబుతున్నారు.

మరోవైపు జిల్లాలో రూ.634 కోట్ల విలువైన పత్తిని అన్నదాతల నుంచి సేకరించగా, ఇప్పటివరకు రూ.580 కోట్ల వరకు చెల్లింపులను రైతుల బ్యాంకు ఖాతాల్లో సీసీఐ జమ చేయగా, మరో రూ.50 కోట్లకుపైగా చెల్లింపులు పెండింగ్‌లో ఉన్నాయి. అధికారికంగా 300 మంది అన్నదాతలకు మాత్రమే టెక్నికల్ సమస్యలతో చెల్లింపులు నిలిచిపోయాయని సంబంధిత అధికారులు చెబుతున్నప్పటికీ, రూ.50 కోట్లపైనే చెల్లిపులు పెండింగ్‌లో ఉన్నట్లు తెలిసింది.

సేకరించిన పత్తికి సంబంధించి బిల్లులు పూర్తి చేసి సీసీఐకి పంపామని చెప్తున్న అధికారులు.. పత్తి రైతులకు రావాల్సిన పెండింగ్ బకాయిలు ఎన్ని కోట్లు పెండింగ్‌లో ఉన్నాయనే విషయంపై స్పష్టత మాత్రం ఇవ్వకుండా గోప్యంగా ఉంచుతున్నారు. ఇప్పటికే పత్తి కొనుగోలు కేంద్రాలను మూసివేసిన సీసీఐ అధికారులు.. మార్చి మొదటి వారంలోగా చెల్లింపులను పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టామని చెప్తున్నారు. జిల్లాలో ఈ ఏడాది 2.54 లక్షల ఎకరాల్లో పత్తి సాగు కాగా.. 2 లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడి వస్తుందని అధికారులు అంచనా వేశారు. అయితే జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారులు నిర్దేశించుకున్న టార్గెట్‌లో కనీసం సగం కూడా చేరుకోలేదు. 79,136 మెట్రిక్ టన్నుల పత్తి సేకరణజిల్లావ్యాప్తంగా 14 కొనుగోలు కేంద్రాల ద్వారా సీసీఐ పత్తిని సేకరించింది. ఈ ఏడాది జిల్లావ్యాప్తంగా 2 లక్షల మెట్రిక్ టన్నుల పత్తి వస్తుందని అధికారులు అంచనా వేయగా.. 79,136 మెట్రిక్ టన్నుల పత్తిని 48,643 వేల మంది అన్నదాతల నుంచి కొనుగోలు చేశారు. అకాల వర్షాలతో పత్తి కొంతమేర నష్టపోయినప్పటికీ దిగుబడి మాత్రం తగ్గలేదని అధికారులు చెబుతున్నా.. సీసీఐ కేంద్రాలకు మాత్రం




నిర్దేశించిన టార్గెట్‌లో సగం మేర పత్తిని రైతులు తీసుకురాలేకపోయారు. ప్రధానంగా పత్తిని విక్రయించిన అన్నదాతలు డబ్బుల కోసం సీసీఐ కేంద్రాల చుట్టూ పడిగాపులు గాస్తున్న పరిస్థితిని చూసిన మిగతావారు.. డబ్బులు వెంటనే వస్తాయనే ఉద్దేశంతో తక్కువ ధరకే బహిరంగ మార్కెట్‌లో విక్రయించారు. మరోవైపు ప్రతి ఏటా సీసీఐ పెట్టే కొర్రీలతో ఇబ్బందులు పడి తక్కువ ధరకు బహిరంగ మార్కెట్‌లో విక్రయించే రైతులకు ఈ సీజన్‌లో కూడా బహిరంగ మార్కెట్‌లే దిక్కయ్యాయి. ఎప్పుడు లేనంతగా బహిరంగ మార్కెట్‌లో తక్కువ ధర ఉండటంతో అన్నదాతలు గత్యంతరం లేని పరిస్థితుల్లో బహిరంగ మార్కెట్‌లో విక్రయించి నష్టపోయారు. సీసీఐ కొనుగోలు కేంద్రాల్లో పత్తిని విక్రయించాలంటే తప్పనిసరిగా స్లాట్ బుక్ చేసుకోవాలనే నిబంధన పెట్టడంతో.. బహిరంగ మార్కెట్‌లో తక్కువ ధరకు పత్తిని విక్రయిస్తూ నష్టపోయినట్లు రైతులు ప్రభుత్వంపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. గత ఏడాది ఎకరాకు 12 క్వింటాళ్ల నిబంధన ఉండగా.. ఈ ఏడాది ఎకరాకు 7 క్వింటాళ్లకు నిబంధనను కుదించింది. సాధారణంగా ఎకరాకు 10 క్వింటాళ్ల వరకు పత్తి దిగుబడి వచ్చే పరిస్థితులున్నాయి. సీసీఐ పెట్టిన ఈ కొర్రీలతో బహిరంగ మార్కెట్‌కు తప్పని పరిస్థితుల్లో విక్రయించాల్సి వచ్చిందనే అభిప్రాయం వ్యక్తమవుతున్నది. 45 రోజులుగా డబ్బుల కోసం తిరుగుతున్నా..సీసీఐ కేంద్రంలో పత్తిని విక్రయించి 45 రోజులు దాటినా నాకు ఇంకా డబ్బులు రాలేదు. పంట పెట్టుబడి కోసం తెచ్చిన అప్పులకు సంబంధించి వడ్డీ వ్యాపారుల నుంచి ఒత్తిడి పెరుగుతున్నది. వెంటనే డబ్బులు అందజేయాలి. రోజూ సీసీఐ కేంద్రానికి, సంబంధిత అధికారుల వద్దకు వెళ్లి పడిగాపులు కాస్తున్నా వారం రోజుల్లో వస్తాయంటూ బుకాయిస్తున్నారు. వారం రోజుల్లో డబ్బులు బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తామని సర్కారు చెప్తున్నా, నెలల తరబడి పెండింగ్‌లో పెట్టడం

భవిష్యత్ ప్రజాపాలన
తెలుగు దినపత్రిక






# డైరెక్టర్ శైలేష్ కొలనుతో చిట్‌చాట్..

# నిట్‌లో స్ప్రింగ్ స్ప్రీ స్పెషల్ ఈవెంట్స్ ఇవే





**హనుమకొండ చౌరస్తా, ఫిబ్రవరి 25 :** నేషనల్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (నిట్)లో ఈ నెల 27,28వ తేదీల్లో వార్షిక సాంస్కృతిక మహోత్సవం స్ప్రింగ్ స్ప్రీ-2026 నిర్వహించనున్నారు. సంగీతం, సినిమా, కళలు, సాహిత్యం, విద్యార్థుల సృజనాత్మకతకు కేంద్రబిందువుగా క్యాంపస్‌ను మార్చనుంది. భవ్యమైన ప్రో షోలు, ప్రముఖులతో పరస్పర సంభాషణలు, 40కిపైగా విభిన్న క్లబ్ ఈవెంట్లతో ఈ ఏడాది సంచిక ఇటీవలి కాలంలో అత్యంత చురుకైన, వృత్తిపరంగా రూపొందించిన ఉత్సవాల్లో ఒకటిగా నిలవనుంది. ప్రధాన గేటు నుంచి ప్రధాన భవనం వరకు, అలాగే క్యాంపస్‌లోని కీలక ప్రదేశాలన్నింటిని ఏకరూపమైన స్వర్ణవర్ణ అలంకరణలు వెలిగిస్తున్నాయి. ఇవి సంబరాన్ని, ఐక్యతను, సాంస్కృతిక వైభవాన్ని ప్రతిబింబిస్తున్నాయి.ప్రధాన ఉత్సవానికి ముందే ఉత్సాహాన్ని పెంచుతూ.. స్ప్రింగ్ స్ప్రీ చరిత్ర సృష్టించింది. సంప్రదాయ ప్రారంభ దినం (26వ తేదీ)కి ముందే స్వతంత్రంగా నిర్వహించిన తొలి 'కర్టెన్ రైజర్'కార్యక్రమం విశేష ఆకర్షణగా నిలిచింది. 40 అడుగుల ఎత్తైన ఉత్సవ బ్యానర్‌ను ఆవిష్కరించగా, 5 నిమిషాల పాటు సాగిన అద్భుతమైన బాణసంచా ప్రదర్శన క్యాంపస్ ఆకాశాన్ని వెలిగించింది. అనంతరం నిర్వహించిన 'ఎథ్నిక్ నైట్' ఈ ఏడాది సాంస్కృతిక మహోత్సవానికి ఘనమైన, అపూర్వ ఆరంభాన్ని ఇచ్చింది.
ఈ సందర్భంగా నిట్ డైరెక్టర్ ప్రొఫెసర్ బిద్యాధర్ సుబుద్ధి మాట్లాడుతూ.. స్ప్రింగ్ స్ప్రీ విద్యార్థుల సృజనాత్మక ఆత్మస్ఫూర్తి, సాంస్కృతిక ఉత్సాహానికి ప్రతీక, ఇది కేవలం ఒక కార్యక్రమం కాదు, ప్రతిభ, జట్టు భావం, నాయకత్వానికి వేడుకగా నిలుస్తుందన్నారు. స్టూడెంట్ వెల్ఫేర్ డీన్ ప్రొఫెసర్ కిరణ్‌కుమార్ మాట్లాడుతూ.. స్ప్రింగ్ స్ప్రీ 2026కు అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు సహా వేలాది మంది అంతర్గత భాగస్వాములు పాల్గొననున్నారని, స్టేడియం, ఆడిటోరియం, ఎస్ఏసీ, ఏఎల్‌సీ, అకడమిక్ భవనాల్లో ఒకేసారి అనేక కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు. స్ప్రింగ్ స్ప్రీ ఫ్యాకల్టీ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ కెఎస్ రాజమోహన్ మాట్లాడుతూ.. ఈ ఏడాది ప్రోషోలలో మొదటిరోజు స్టేడియంలో జోనితాగాంధీ, రెండోరోజు రణీనారెడ్డి ప్రదర్శనలు ఉంటాయని, ప్రారంభ కార్యక్రమంలో అడివి శేష్ 'డెకాయిట్' మూవీ టీమ్‌తో ఇంటరాక్షన్ ఉంటుందని అలాగే 'డైరెక్టర్స్? కట్' సెషన్ల ద్వారా సినీ ప్రపంచంపై అవగాహన అందించబడుతుందన్నారు.
ఈవెంట్ల ప్రదర్శన..స్ప్రింగ్ స్ప్రీ 2026లో విద్యార్థుల ఆధ్వర్యంలో విభిన్న కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఓపెన్ మైక్ అండ్ అన్ ప్లగ్డ్? ప్రదర్శనలు, క్యాంపస్‌లో దాగి ఉన్న ప్రతిభకు వేదిక, డైరెక్టర్స్?? కట్ అండ్ ఫిల్మ్? హౌస్ సెషన్లు(సినిమా ప్రేమికుల కోసం), కరాకే నైట్ అండ్ మ్యూజిక్ క్లబ్ ప్రదర్శనలు, సిరీన్ షేడ్స్? అండ్ నియాన్ ఎన్ షాంటే, కళా ఇన్ స్టాలేషన్లు, ఫోటోగ్రఫీ ఎగ్జిబిషన్ అండ్ పోలరాయిడ్ షోకస్, కోరియో నైట్ (ప్రో షో స్టేజ్‌పై), ట్రెజర్ హంట్ అండ్ మిస్టరీ మేజ్ పోటీలు, బీట్ బ్యాటిల్ అరేనా అండ్ సంగీత ప్రదర్శనలు, సృజనాత్మక కళల నుంచి సాహిత్య పోటీల వరకు ప్రతి అభిరుచికి తగిన కార్యక్రమాలు ఈ ఉత్సవంలో ఉన్నాయి.
సంగీతం, సినిమా, సంస్కృతి అండ్ సృజనాత్మకతతో నిట్ వరంగల్ ను ఉత్సాహపరచేందుకు సిద్ధమైన స్ప్రింగ్ స్ప్రీ 2026 జోనితా గాంధీ అండ్ రణీనారెడ్డితో జాతీయస్థాయి ప్రోషోలు, 'డైరెక్టర్స్?? కట్' దర్శకుడు శైలేష్ కొలనుతో ఇంటరాక్టివ్ సెషన్, ప్రముఖులతో పరస్పర సంభాషణలు, క్యాంపస్‌లో 'డెకాయిట్' ఆడియో సాంగ్ లాంచ్, 'స్వయంభూ' మూవీ టీమ్ ఇంటరాక్షన్ ఉంటుందన్నారు. ఐదు వేదికల్లో సుమారు 50 మంది విద్యార్థుల నేతృత్వంలో నిర్వహించే సాంస్కృతిక, సృజనాత్మక కార్యక్రమాలు స్వర్ణవర్ణ థీమ్ క్యాంపస్‌నెలిగిపోతున్నదన్నారు.

# బడ్జెట్‌లో బీసీలకు అన్యాయంపై ఈనెల 27న నిరాహారదీక్ష

**హనుమకొండ చౌరస్తా :** ప్రభుత్వాలు బడ్జెట్ ( దీబఎస్త్రవ్ ) లో బీసీలకు ( దీజం ) తీరని అన్యాయం చేస్తున్నాయని బీసీ ఇంటలెక్చువల్స్?? ఫోరం ఆందోళన వ్యక్తం చేసింది. ప్రభుత్వాల వైఖరిని నిరసిస్తూ ఫోరం వ్యవస్థాపక ఛైర్మన్, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి టి.చిరంజీవులు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఒకరోజు నిరాహారదీక్షను ( ఎబఅస్త్రవతీ ర్తీఱఎవ ) విజయవంతం చేయాలని ఫోరం రాష్ట్ర జాయింట్ సెక్రటరీ డాక్టర్ కూరపాటి రమేశ్, ఉమ్మడి వరంగల్ జిల్లా చీఫ్ కోఆర్డినేటర్ డాక్టర్ కె.వీరస్వామకోరారుబుధవారం హనుమకొండలోని కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో మెజార్టీ ప్రజలైన బీసీలకు జనాభా నిష్పత్తికనుగుణంగా బడ్జెట్‌లో కేటాయింపులు చేయాలని డిమాండ్ చేశారు . ఈ కార్యక్రమంలో ఫోరం కోర్ కమిటీ సభ్యులు



ప్రొఫెసర్ బెనర్జీ, మండల పరశురాములు, రాజ్‌మహ్మద్, రవితేజ పాల్గొన్నారు.

# విగిలింది నెల రోజులే.



**వరంగల్, ఫిబ్రవరి 25 :** పన్ను వసూళ్లలో బల్దియా ఆపసోపాలు పడుతున్నది. మరో నెల రోజుల్లో ఆర్థిక సంవత్సరం ముగియనుండగా, పన్నుల సేకరణ 50శాతం కూడా దాటకపోవడంతో ఆందోళన చెందుతున్నది. సొంత వనరులతో మనుగడ సాగించే బల్దియా పన్ను వసూళ్లలో ప్రణాళికాబద్ధంగా అడుగులు వేయకపోవడంతో ఈ పరిస్థితి తలెత్తింది. చివరి రోజుల్లో కిందిస్థాయి సిబ్బందికి టార్గెట్లు పెట్టడంతో ఒత్తిడికి గురవుతున్నారు.సొంత వనరులతో మనుగడ సాగించే బల్దియా ఆదాయ మార్గాల్లో వెనుకబడి పోతున్నది. ప్రధాన ఆదాయ మార్గమైన పన్నుల సేకరణకు ముందస్తు ప్రణాళికలు రూపొందించడంలో అధికారులు విఫలమయ్యారు. మరో నెలరోజుల్లో ఆర్థిక సంవత్సరం ముగియనుండగా, అనుకున్న స్థాయిలో పన్నుల వసూళ్లు జరుగక, చివరి రోజుల్లో రోజువారీ టార్గెట్లు పెట్టి కిందిస్థాయి ఉద్యోగులను ఉరికిస్తున్నారు. ఇప్పటి వరకు 38 శాతం మాత్రమే ఆస్తి పన్నులు వసూలు చేశారు. నెల రోజుల సమయం మాత్రమే మిగిలిఉండడం.. పన్నుల వసూళ్లు ఇప్పటి వరకు 50 శాతం దాటక పోవడం విస్మయాన్ని కలిగిస్తున్నది.క్షేత్రస్థాయిలో పన్నులు వసూలు చేసే బిల్ కలెక్టర్లకు చివరి నిమిషాల్లో టార్గెట్లు విధించడంతో ఒత్తిడికి గురవుతున్నారు. మొదటి నుంచి ప్రణాళికాబద్ధంగా పన్ను వసూళ్లలో అడుగులు వేయకపోవడం తో ఈ పరిస్థితి తలెత్తిందనే విమర్శలు ఉన్నాయి. ఏటా ఇదే తరహాలో ఇబ్బందిపడుతున్నా అధికారులు మాత్రం సరిదిద్దుకునే చర్యలు తీసుకోవడం లేదు. దీంతో పన్నుల సేకరణ అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవడం లేదు.టార్గెట్లతో ఉద్యోగులపై ఒత్తిడిమార్చి 31తో ఆర్థిక సవంత్సరం ముగుస్తున్న నేపథ్యంలో గ్రేటర్‌లో వంద శాతం పన్నుల సేకరణ కష్టంగా కనిపిస్తున్నది. రెండు సర్కిళ్ల పరిధిలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినా సత్ఫలితాలు రావడం లేదు. అధికారులు మొండి బకాయిదారులపై ప్రత్యేక దృష్టిసారించాలి. బకాయి పడిన బడాబాబులపై దృష్టి సారించాలి. పన్నుల వసూళ్లలో రోజువారీ టార్గెట్లతో కిందిస్థాయి ఉద్యోగులు ఒత్తిడికి గురవుతున్నారు.పన్ను వసూళ్ల లక్ష్యసాధనలో కిందిస్థాయి ఉద్యోగులపై కాకుండా ఆర్ఐ, ఆర్‌వోల స్థాయిలో టార్గెట్లు విధించాలని అంటున్నారు. తమ పరిధిలో తాము పన్నులు వసూలు చేస్తున్నామని, అయినా, కొన్ని వెనకబడిన ప్రాంతాల్లో చేసే సిబ్బంది చెబుతున్నారు. నిరుపేదలు నివాసముండే వెనకబడిన ప్రాంతాల్లో పన్నుల వసూళ్లు ఆశించిన స్థాయిలో జరగడం లేదని వాపోతున్నారు. రోజువారీ టార్గెట్లు భయపెడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.50 శాతం దాటని పన్నుల సేకరణఇప్పటి వరకు పన్నుల వసూళ్లు 50 శాతం దాటలేదు. ఆస్తి పన్నులతోపాటు నీటి పన్ను,ట్రేడ్ పన్నుల సేకరణ కూడా అదేస్థాయిలో ఉంది. గ్రేటర్ కార్పొరేషన్ పరిధిలో 2025-26 ఆర్థిక సంవత్సరానికి ఆస్తి పన్నుల రూపంలో రూ.176 కోట్ల వసూళ్ల డిమాండ్ ఉండగా, ఇప్పటి వరకు కేవలం రూ. 63కోట్లు మాత్రమే సేకరించారు. అంటే 38శాతం మాత్రమే వసూలయ్యాయి.

భవిష్యత్ ప్రజాపాలన
తెలుగు దినపత్రిక

# కుల వివక్షతో కుమ్మెర గ్రామంలో మరణించిన చిన్నారికి న్యాయం చేయాలంటూ నిరసన వ్యక్తం చేస్తూ కొవ్వతుల ర్యాలీ నిర్వహించిన తెలకపల్లి ప్రజలు

**తెలకపల్లి: భవిష్యత్ ప్రజాపాలన జర్నలిస్ట్ రఘు సాగర్:** కుమ్మెర మల్లన్న జాతరలో కులవివక్ష వల్ల మరణించిన 2 నెలల పసిపాపకి న్యాయం చేయాలంటూ తెలకపల్లి గ్రామ ప్రజలు కొవ్వొత్తులతో అంబేద్కర్ విగ్రహం నుండి నెహ్రూ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా 10 వ వార్డ్ మెంబర్ కొమ్ము రాకేష్ మాట్లాడుతూ భారతదేశానికి స్వతంత్రం వచ్చి 75 సంవత్సరాలు దాటినప్పటికీ కులవివక్ష రాక్షసి ప్రతి గ్రామంలో వెంటాడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు,కుల వివక్షను నిర్మూలించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని ధ్వజమెత్తారు.కుమ్మెర గ్రామంలో రెండు నెలల పసికందును అగ్రకులాల ఆధిపత్య అహంకారంతో కాలితో తన్ని చంపేసిన ఘటన ఈ దేశానికే దురదృష్టకరమని అన్నారు.ఇంత జరుగుతున్న రాష్ట్ర ప్రభుత్వం పోలీస్ యంత్రాంగ సహకారంతో నేరస్తులను కాపాడే ప్రయత్నం చేయడం విడ్డూరంగా ఉందని వాపోయారు. చిన్నారి కుటుంబానికి న్యాయం చేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.వెంటనే చిన్నారి కుటుంబానికి కోటి రూపాయల ఎక్స్గ్రేషియా మరియు కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు.అనంతరం నినాదాలతో చిన్నారి ఆత్మకు శాంతి చేకూరాలని 2 నిమిషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో తెలకపల్లి ప్రజలు,యువకులు మరియు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.





# కక్షలు మాని కష్టాలు తీర్చండి

**వరంగల్ :** అధికారాన్ని అడ్డుపెట్టుకొని కక్షపూరిత రాజకీయాలు చేయడం మాని, ప్రజల కష్టాలు తీర్చడానికి అధికారాన్ని వినియోగించాలని బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. మంగళవారం ఆయన వరంగల్‌లోని సెంట్రల్ జైల్ స్థలంలో బీఆర్ఎస్ హయాంలో ప్రతిష్టాత్మకంగా నిర్మాణం చేపట్టిన సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ భవనాన్ని సందర్శించి, పనులు పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రేవంత్‌రెడ్డి హయాంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు సుపరిపాలన అందించడంలో ఘోరంగా విఫలమైందన్నారు.దేవాదుల పంప్‌హౌస్‌లను బీఆర్ఎస్ సందర్శించి పది మోటర్లలో కేవలం ఆరు మోటర్లు మాత్రమే పని చేస్తున్నాయని, రోజుకు 2700 క్యూసెక్కుల నీటిని పంపింగ్ చేయాల్సి ఉండగా 1700 క్యూసెక్కులు మాత్రమే లిఫ్ట్ చేస్తున్నారని బయటపెట్టి మోటర్లు పని చేస్తలేవని గుర్తు చేస్తే తప్ప ప్రభుత్వం మొద్దునిద్ర వీడలేదన్నారు. బీఆర్ఎస్ దెబ్బకు కాంగ్రెస్ పార్టీ సోయిలోకి వచ్చిందన్నారు. బీఆర్ఎస్ హయాంలో కేసీఆర్ పర్యవేక్షణలో తొమ్మిదిన్నరేళ్లలో రూ.7300కోట్లు ఖర్చు చేసి, 3.20లక్షల ఎకరాలకు సాగునీరు అందించినట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం గడిచిన రెండున్నరేళ్లలో పది శాతం పనులు పూర్తి చేయలేదని, ఒక్క ఎకరానికి కూడా నీళ్లు అందించలేదన్నారు.పది శాతం పనులు పూర్తి చేయడానికి 2026 మార్చి వరకని ఇన్‌చార్జి మంత్రి పొంగులేటి, 2027 మార్చి నాటికని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, 2027 డిసెంబర్ నాటికని సీఎం రేవంత్‌రెడ్డి ముగ్గురు మూడు డెడ్‌లైన్లు పెట్టారని, డేట్లు మారుతున్నా, డెడ్‌లైన్లు మారుతున్నా నిధుల మంజూరు, భూసేకరణ పనులు మాత్రం ముందుకు సాగడం లేదన్నారు. గోదావరి నీటి వినియోగంపై అసెంబ్లీలో చర్చకు బీఆర్ఎస్ పార్టీ సిద్ధంగా ఉందన్నారు. ముఖ్యమంత్రికి ధైర్యముంటే 'కెమెరా తిప్పొద్దు, మైక్ కట్ చేయొద్దు' అనే కండీషన్‌తో అసెంబ్లీలో చర్చకు రావాలని సీఎం విసిరిన సవాల్‌ను స్వీకరిస్తున్నట్లు తెలిపారు.నిమిషాలు.. గంటలు కాదు.. రోజుల తరబడి గోదావరి జలాలపై తాము ఎప్పటికీ సిద్ధమేనన్నారు. 312 కిలో మీటర్ల పొడవున్న గోదావరిని సజీవంగా నిలిపేందుకు ఎనిమిది బరాజ్‌లు నిర్మించి, 48లక్షల ఎకరాలకు సాగునీళ్లు అందించామన్నారు. గోదావరి జలాల విషయాన్ని కాంగ్రెస్ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ప్రస్తావించే ప్రయత్నం చేస్తే రేవంత్‌రెడ్డి అడ్డుకొని, కడియం శ్రీహరితో మాట్లాడి తెలుకోవాలని చెప్పి ఆయన పరువు తీశారని అన్నారు. ఇప్పటికైనా మిగిలివున్న పది శాతం పనులు పూర్తి చేసి, తెలంగాణ పొలాలకు



నీటిని అందించడంపై దృష్టి పెట్టాలన్నారు.పాత కబురే.. పైగా వడ్డింపుఉద్యోగుల హెల్త్ కార్డుల విషయంలో ప్రభుత్వం ఊదరగొట్టంది అంతా ఉత్తదేనని హరీశ్‌రావు పేర్కొన్నారు. ఉద్యోగులకు తీపి కబురు చెప్తామని గొప్పలు చెప్పుకోవడం దారుణమన్నారు. ఈహెచ్ఎస్‌లో ఉద్యోగుల వాటా గతంలో ఒక శాతం ఉంటే ఇప్పుడు ఒకటిన్నర శాతం చెల్లించేలా చేసిందని, అది తీపి కబురు పాత కబురు కాదని, అది వడ్డింపు కబురని ధ్వజమెతారు. ఉద్యోగస్తులకు కొత్త పీఆర్సీ అమలు, ఏరియల్స్ చెల్లింపులు, రిటైర్డ్ ఉద్యోగులకు బెనిఫిట్స్ ఇలాంటివి ఉంటే తీపి కబురు కానీ, అదనపు బారం పెడితే తీపి కబురు ఎలా అవుతుందని ప్రశ్నించారు. ఖమ్మం జిల్లాలో మైసయ్య అనే రిటైర్డ్ ఎస్సై వైద్యానికి డబ్బులు లేక ప్రాణాలు కోల్పోయిన వైనాన్ని ఆయన ఉదహరిస్తూ రాష్ట్రంలో రిటైర్డ్ ఉద్యోగుల పరిస్థితి దయనీంగా ఉందన్నారు.రెండున్నరేండ్లు అయినా అక్రెడిటేషన్ కార్డులు ఇవ్వరా?కాంగ్రెస్ ప్రభుత్వానికి రెండున్నరేండ్లు అయినా జర్నలిస్టులకు కొత్త అక్రెడిటేషన్ కార్డులు ఇవ్వరా అని హరీశ్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. జర్నలిస్టులు ఏం పాపం చేశారని ఈహెచ్ఎస్ స్కీమ నుంచి తొలగించారని ప్రశ్నించారు. కేసీఆర్ ప్రభుత్వం ఉద్యోగులతో సమానంగా జర్నలిస్టులకు ఫ్రీ హెల్త్ సీమ్‌ను అమలు చేసిందని, ఉద్యోగులు చెల్లించిన వాటాను కూడా జర్నలిస్టులు చెల్లించకుండా కేసీఆర్ జాగ్రత్త తీసుకున్న విషయాన్ని ఆయన గుర్తుచేశారు. జర్నలిస్టులకు కూడా ఈహెచ్ఎస్ మాదిరే జేహెచ్ఎస్‌ను అమలు చేయాలని డిమాండ్ చేశారు.జర్నలిస్టులను ఆదుకున్నది, కరోనా సమయంలో సాదుకున్నది కేసీఆర్ ప్రభుత్వమేనని ఆయన గుర్తుచేశారు. దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయని విధంగా రూ. 100 కోట్లతో జర్నలిస్టు సంక్షేమ నిధిని ఏర్పాటు చేసిందని, రూ. 50 కోట్లతో తెలంగాణ మీడియా అకాడమీ భవనాన్ని పూర్తి చేసిందన్నారు.

## వరంగల్



# నల్లమల్ల బిడ్డ సీఎం కి పసి ప్రాణం విలువ తెలియదా.....?

**-తెల్కపల్లి బీ ఆర్ ఎస్ వార్డ్ మెంబర్ రాకేష్....**




**తెల్కపల్లి : భవిష్యత్ ప్రజాపాలన జర్నలిస్ట్ రఘుసాగర్ :** మన రాష్ట్ర ముఖ్యమంత్రి కి కుమారి ఆంటీ ఫుడ్ కోర్టు పై ఉన్న ఆసక్తి నల్లమల పులి అని చెప్పుకుంటు ప్రగల్బాలు పలుకుతున్న ఎనుముల రేవంత్ రెడ్డికి చనిపోయిన రెండు నెలల పసుకందు విషయంపై స్పందించడానికి సమయం లేదు.. ఇక మన ఎమ్మెల్యే తొందరలో ప్రజలు బాయ్?? చెప్పబోయే బాయికి నాగర్ కర్నూల్ శాసనసభ్యులు కూచుకుళ్ల రాజేష్ రెడ్డికి అచ్చంపేటలో జాతరలో తిరగడానికి టైం ఉంటుంది కానీ తన సొంత నియోజకవర్గంలో సమస్యలు ఎదురవుతే స్పందించడానికి టైం లేదు ఇకపోతే మన ఎమ్మెల్సీ వారి గురించి చెప్పనే అవసరం లేదు అలా ఉంది వారి తీరు... రాబోయే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి డిపాజిట్స్ కూడా రావని అన్నాడు, ప్రజలను రైతులను మోసం చేసిన ప్రభుత్వాలు తిరిగి అధికారంలోకి వచ్చినట్టు చరిత్రలో లేదన్నాడు, ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ వార్డు మెంబర్స్ నాయకులు కార్యకర్తలు ఉన్నారు

# వికారాబాద్ లో ఉభయ రాష్ట్రాల డిసిసి అధ్యక్షుల శిక్షణ కార్యక్రమంలో భాగంగా ...

**- శిక్షణ కేంద్రంలో నూలు దారం వడుకుతున్న..టీూజజ ఉపాధ్యక్షులు, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ**



**అచ్చంపేట నియోజకవర్గం :** జర్నలిస్ట్ జలగం సురేందర్ :మహాత్మా గాంధీ ఆశయాలకు అనుగుణంగా, వికారాబాద్ శిక్షణ సేవాగ్రామ్ ఆశ్రమంలో కాంగ్రెస్ శ్రేణులు నూలు వడకడం ద్వారా స్వదేశీ భావాన్ని ప్రతిబింబించారు. ఖాదీ ప్రాముఖ్యతను గుర్తు చేస్తూ, స్వావలంబన మరియు గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు మద్దతుగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగ ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ మాట్లాడుతూ గాంధీజీ చూపిన మార్గంలోనే దేశాభివృద్ధి సాధ్యమని, యువత కూడా ఖాదీ వినియోగాన్ని పెంచాలని పిలుపునిచ్చారు...

